# హోమ్‌వర్కు వారము - 2

హోమ్‌వర్కు – 'రెండు విషయాలపై అటెన్షన్‌ను అండర్‌లైను చెయ్యండి – ఒకటి, సంకల్పాల ఖజానా మరియు రెండవది, సమయపు ఖజానా... సంగమయుగంలోని ఒక్క సెకండు కూడా వ్యర్థంగా పోకూడదు.' – శివ భగవానువాచ

**1. స్వమానము** – నేను పదమాపదమ్ భాగ్యశాలి ఆత్మను.

– ప్రపంచమంతా ఏ భగవంతుడి కోసమైతే వెతుకుతుందో, ఎవరి క్షణ కాల దర్శనం కోసం పరితపిస్తుందో, ఆ భగవంతుడు నాకు లభించారు, నా వారయ్యారు. నన్ను భగవంతుడే జోలపాట పాడి నిద్రపుచ్చుతారు, వారే లేపుతారు, తినిపిస్తారు, స్నానం కూడా చేయిస్తారు... నా వంటి అదృష్టవంతులు ఇంకెవరైనా ఉంటారా... వాహ్ నేను... వాహ్ నా శ్రేష్ఠ భాగ్యము...

**2. యోగాభ్యాసం** –

1. నువ్వు ప్రతి అడుగునూ నా స్మృతిలో వేసినట్లయితే అడుగు అడుగులో పదమాలు జమ అవుతాయి అని బాబా చెప్పారు. కావున ఈ వారం పదమాపదమ్ భాగ్యశాలి ఆత్మలమైన మనం మన ప్రతి అడుగులో బాబాను స్మృతి చేసే లక్ష్యాన్ని పెట్టుకుందాము... మన ప్రతి అడుగులో బాబా, బాబా, బాబా అని వెలువడాలి...
2. ఏ శ్వాసలో అయితే నా స్మృతి ఉంటుందో ఆ శ్వాసయే సఫలమైనట్లు, మిగతావి నిష్ఫలమే అని బాబా అన్నారు... మరి రండి, ఈ వారం మన ప్రతి శ్వాసలో బాబా స్మృతి అను సుగంధాన్ని తీసుకుందాము... శ్వాసశ్వాసలో స్మృతి చేద్దాం... నిరంతరం స్మృతి జరుగుతూనే ఉండాలి.
3. బాబా అంటారు, నా స్మృతి అనే బిందువు పెట్టడమంటే ఒకటి పక్కన సున్నా పెట్టినట్లు, ఎన్నిసార్లు మీరు నన్ను స్మృతి చేస్తారో అన్ని సున్నాలు వస్తూ ఉంటాయి (10000...) మరి రండి, మన ప్రతి సెకండులో శ్రేష్ఠ సంపాదనను జమ చేసుకుందాము...

**3. ధారణ - సమయము మరియు సంకల్పాన్ని సఫలము చెయ్యడము**

- సంగమయుగంలోని ఒక సెకండు ఇతర యుగాలలోని ఒక సంవత్సరంతో సమానము, కావున ఒకవేళ ఒక సెకండు వ్యర్థమైతే అది ఒక సెకండు కాదు, ఒక సంవత్సరము వ్యర్థమైనట్లు లెక్క.
- గడిచిపోయిన సమయము మళ్ళీ ఎప్పుడూ తిరిగి రాదు, కావున మన సమయాన్ని ఎలా సఫలం చేసుకోవాలంటే మన గతాన్ని చూసుకుని సంతోషించాలే కానీ మనం పశ్చాత్తాపం చెందకూడదు.

**4. స్వచింతన** -

- నేను నా సంగమ అమూల్య సమయాన్ని ఎలా గడుపుతున్నాను?
- నా సమయం వ్యర్థంగా గడవడం లేదు కదా?
- రోజంతా నేను ఏమి ఆలోచిస్తున్నాను? ఇటువంటి సంకల్పాలు నిజంగా నాకు అవసరమా?
- నా ప్రతి క్షణాన్ని, ప్రతి సంకల్పాన్ని నేను ఎలా సఫలం చేసుకోవచ్చు? ఇందుకు ప్రణాళిక ఆలోచించండి.

**5. తపస్వీల కొరకు** – ప్రియమైన తపస్వీకుల్లారా! ఇది సంపాదించుకునే సమయము. సంపాదన జరిగే సమయంలో ఏ వ్యాపారి కూడా నిర్లక్ష్యంగా ఉండడు. అలాగే ఇది చదువుకునే సమయము కూడా. చదువుకునే సమయంలో విద్యార్థి తిరుగుతూ, వృథా కాలక్షేపం చేస్తే అతడి రిజల్టు ఏమవుతుందో మీకు తెలుసు... మన ఈ చదువు పూర్తి కల్పం కోసం, ఇంకా చెప్పాలంటే కల్పకల్పానికి. ఇప్పుడు పాస్ అయితే కల్పకల్పము పాస్ అవుతాము, మహారాజా–మహారాణిగా అవుతాము. ఒకవేళ ఇప్పుడు ఫెయిల్ అయితే కల్పకల్పము ఫెయిల్ అవుతూనే ఉంటాము, దాసదాసీలుగా అవుతాము... మరి ప్రస్తుత సమయానికి ఎంతో మహత్వము ఉంది... మరి మనం సంగమ అమూల్య సమయానికి అంతే విలువను ఇస్తున్నామా...?